'మల్లన్న' ఆలయంలో టెండర్లు వాయిదా

టెండర్లు నిర్వహించిన ఆలయ ఈవో బాలాజీ

చేర్యాల, జూలై 8 : కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయంలో సోమవారం నిర్వహించిన సీల్డ్ టెండరు కమ్ బహిరంగ వేలం పాటలను వాయిదా వేసినట్లు ఆలయ ఈవో బాలాజీ తెలిపారు. ఆలయానికి సంబంధించిన మల్లన్న ఆలయం, ఎల్లమ్మ దేవాలయం వద్ద కొబ్బరి ముక్కలు పోగు చేసుకునే లైసెన్స్ హక్కు, మొక్కుబడి వస్త్రాలు పోగు చేసుకునే లైసెన్స్ హక్కు, ఒడి బియ్యం, మొక్కుబడి పసుపు పోగు చేసుకునే లైసెన్స్ హక్కు, ఎల్లమ్మ ఆలయం అమ్మవారి దేవాలయం వద్ద కొబ్బరికాయలు అమ్ముకునే లైసెన్స్ హక్కులు, తలనీలాలు ప్రోగు చేసుకునే లైసెన్స్ హక్కు, పాదరక్షలు,లాగేజీ భద్రపర్చుకునే లైసెన్స్ హక్కు, దేవాలయం పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న టాయిలెట్స్ బ్లాక్ నిర్వహణ లైసెన్స్ హక్కుల కోసం సీల్డ్ టెండరు కమ్ బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. ఆయా టెండర్లకు వ్యాపారులు తక్కువ ధరలకు టెండర్లు వేయడంతో పాదరక్షలు మినహా అన్ని టెండర్లను రద్దు శారు. పాదరక్షల భద్రపర్చే లైసెన్స్ హక్కులకు నవీన్‌కుమార్ అనే వ్యక్తి రూ.14లక్షల90వేలకు పాట పాడి దక్కించుకున్నారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శివరాజ్, ఏఈవోలు గంగా శ్రీనివాస్, బుద్ధి శ్రీనివాస్, ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను కేటాయించాలి

జగదేవ్‌పూర్‌లో ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ గోవర్ధన్‌కు వినతి పత్రం అందజేస్తున్న విద్యార్థులు

జగదేవ్‌పూర్, జూలై 8: విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను కేటాయించాలని మునిగడప మాజీ ఎంపీటీసీ కిరణ్‌గౌడ్, బీజీవెంకటాపూర్ మాజీ సర్పంచ్ మంజులారమేశ్ డిమాండ్ చేశారు. మండలంలోని బీజీవెంకటాపూర్ పాఠశాల విద్యార్థులు, వారి తల్లితండ్రులతో కలిసి ఉపాధ్యాయులను కేటాయించాలని మండల వనరుల కేంద్రం వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేసి ఎంఐఎస్ కోఆర్డినేటర్ గోవర్ధన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ విషయమై మం డల విద్యాధికారి ఉదయభాస్కర్‌రెడ్డిని సంప్రదించగా బదిలీల ప్రక్రియలో భాగంగా కొంతమంది టీచర్లు జాయిన్ కాకపోవడంతో మండలంలోని ఒకటి, రెండు పాఠశాలల్లో ఉపాధ్యాయులు తక్కువ ఉన్నారన్నారు. బీజీ వెంకటాపూర్ పాఠశాలకు రేపటి నుంచి తాత్కాలికంగా ఐఈఆర్పీని పంపిస్తామని, త్వరలోనే పూర్తిస్థాయి ఉపాధ్యాయుడిని పంపేలా చూస్తామని చెప్పడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వెనక్కి వెళ్లిపోయారు.

వాహనదారులు హెల్మెట్ ధరించాలి

రాయపోల్,జూలై 8 : వాహనాలు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ తప్పకుండా హెల్మెట్ ధరించాలని రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి సూచించారు. సోమవారం ఆయన పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడారు. రోడ్డు నిబంధనలు పాటించాలని, ముఖ్యంగా వాహనదారులు లైసెన్స్‌తో పాటు ఇన్సూరెన్స్ తదితర కాగితాలు కలిగి ఉండాలని సూచించారు. మద్యంతాగి వాహనాలు నడుపరాదని, రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు జరుగవని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే తమకు సమాచారం అందించాలన్నారు. ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే సహించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.

హామీలను విస్మరించిన కాంగ్రెస్

దుబ్బాక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరుమల్‌రెడ్డి

దుబ్బాక,జూలై 8 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచినా రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని భారతీయ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సత్తు తిరుమల్‌రెడ్డి మండిపడ్డారు. రైతు భరోసా, రుణమాఫీ అమలు చేయాలని కోరుతూ సోమవారం బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో దుబ్బాక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేయడంలో కాలయాపన చేస్తుందని విమర్శించారు.

హామీలు అమలు చేయాలి

కొండాపాక(కుకునూరుపల్లి), జూలై 8 : కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కుకునూరుపల్లి బీజేపీ కిషన్ మోర్చా ఆధ్వర్యంలో కుకునూరుపల్లి మం డల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ మల్లికార్జున్‌రెడ్డికి వినతి ప్రతం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ కిషన్ మోర్చా మండలాధ్యక్షుడు గుర్రాల స్వామి మాట్లాడారు. బీజేపీ కిషన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గౌరారం కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శులు దాపరి స్వామి, సదానంద్‌గౌడ్, నాయకులు రాజు, కుమారస్వామి, రొయ్యాల స్వామి, బోనగిరి చందు, నర్సింహులు, కొక్కొండ రాజు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేస్తున్న మోకానిక్ అసోసియేషన్ సభ్యులు

సిద్దిపేట టౌన్, జూలై 8 : ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందిన మోకానిక్ కుటుంబాలకు సిద్దిపేట జిల్లా టూవీల్లర్స్ మోకానిక్స్ అసోసియేషన్ అండగా నిలిచింది. ప్రమాదాల్లో నవీన్, వేణు,స్వామి, ప్రశాంత్ చనిపోయారు. సోమవారం జిల్లా కేంద్రంలో సిద్దిపేట మోకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు తడిసిన వెంకట్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కోంతం చందు బాధి త కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పా రు. ప్రతి బాధిత కుటుంబానికి రూ.10 వేల చొప్పున మొత్తం 40 వేలు అందజేశారు. కార్యక్రమంలో కోశాధికారి తుమ్మెజు నర్సింహాచారి, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వాజిద్‌బాబా, కరుణాకర్, వెంకటాచారి,శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి,అభిబ్, జావిద్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు

జగదేవ్‌పూర్, జూలై 8: జగదేవ్‌పూర్‌కు చెందిన రాచకొండ నాగమ్మ, దాచారం రామయ్య సోమవారం మృతి చెందగా ఇరు కుటుంబాలను బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్దనాగరాజు స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించారు. 25 కేజీల బియ్యం రూ. 4 వేల ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట కొండపోచమ్మ దేవాలయ మాజీ డైరెక్టర్ కనకయ్య, శ్రీనివాస్‌గౌడ్, మహేశ్, భాస్కర్, రాజు, శ్రీకాంత్, నాగరాజు ఉన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్న బుద్ధ నాగరాజు

పట్టు పరిశ్రమతో రైతులకు మేలు

ఉమ్మడి మెదక్ జిల్లా సెరికల్చర్ ఏడీ ఇంద్రసేనారెడ్డి

కోహెడ, జూలై 8: పట్టు పరిశ్రమతో రైతులకు మేలు జరుగుతుందని ఉమ్మడి మెదక్ జిల్లా సెరికల్చర్ ఏడీ ఇంద్రసేనారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ధర్మసాగర్‌పల్లిలో రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉమ్మడి తెలంగాణ జిల్లాల్లో సిద్దిపేట పట్టు పరిశ్రమలో మొదటి స్థానంలో ఉందన్నారు. దాదాపు 400 కుటుంబాలు పట్టు పరిశ్రమను నెలకొల్పి లబ్ధిపొందుతున్నాయన్నారు. ఒక ఎకరాకు సంవత్సరానికి రూ. 50వేల నుంచి లక్ష వరకు ఆదాయం వస్తుందన్నారు. రెండు ఎకరాల్లో మల్బరీ సాగు చేసే రైతులు ఓసీ, బీసీలకు 50శాతం , ఎస్సీ ఎస్టీలకు 65శాతం సబ్సిడీ వస్తుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాధ, స్థానిక నాయకులు లోనే మల్లేశం, గోండ మల్లేశం, పెండెల మల్లయ్య, రైతులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీ ఇంద్రసేనారెడ్డి

సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

మహిళా రక్షణ చట్టాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న చేర్యాల సీఐ శ్రీను

కొమురవెల్లి, జూలై 8 : సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని చేర్యాల సీఐ ఎల్.శ్రీను అన్నారు. సోమవారం కొమురవెల్లి మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు మహిళా రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులను నమ్మి మోసపోవద్దన్నారు.ముఖ్యంగా బాలికలు, మహిళలు అపరిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తులకు వ్యక్తిగత, బ్యాంకు వివరాలు చెప్పవద్దని సూచించారు. ప్రమాద సమయంలో డయల్ 100కు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నీరజ, కొమురవెల్లి ఎస్సై లింగంపల్లి రాజుగౌడ్, సదయ్య, షీ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

మినీబ్యాంకు సేవలను వినియోగించుకోవాలి

కొమురవెల్లి, జూలై 8 : ఏపీజీవీబీ మినీ బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని ఐరిస్ జిల్లా ఇన్‌చార్జి శంకర్ కోరారు. సోమవారం మండలంలోని గురువన్నపేటలో ఏపీజీవీబీ మినీబ్యాంకును కొమురవెల్లి ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్ మల్లేశం, జిల్లా చానల్ మేనేజర్ భిక్షపతితో కలిసి ఆయన ప్రారంభించారు. ఏపీజీవీబీ మిత్ర బ్రహ్మండ్లపల్లి రేణుక, వీవోఏలు బుడిగె వెంకటలక్ష్మి, నాగపురి సోని, గ్రామస్తులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు సందర్శన

పరికరాలను పరిశీలిస్తున్న కమిషనర్ నర్సయ్య

గజ్వేల్, జూలై 8: మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డును కమిషనర్ నర్సయ్య సోమవారం సందర్శించారు. తడి, పొడి చెత్తను వేరు చేసే డ్రై రిసోర్స్ సెంటర్‌లోని పరికరాలు, డంపింగ్ యార్డులోని మొక్కలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈ శ్రీధర్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, తదిత రులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడికి సన్మానం

ప్రశాంత్‌కు సన్మానం చేస్తున్న గ్రామస్తులు

వర్గల్, జూలై 8: మండలంలోని శాకారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రశాంత్ బదిలీపై వెళ్తుండడంతో మాజీ సర్పంచ్ శ్యామలాప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ భాస్కర్‌గౌడ్, గ్రామస్తులు శాలువాతో సన్మానించి వీడ్కోలు పలికారు. ఉపాధ్యాయుడు ప్రశాంత్ చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి



మద్దూరులో నిరసన తెలుపుతున్న గ్రామ పంచాయతీ కార్మికులు

మద్దూరు(ధూళిమిట్ట), జూలై 8: పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని మద్దూరు గ్రామ పంచాయతీ కార్మికులు డిమాండ్ చేశారు. సోమవారం సమస్యల పరిష్కారం కోసం గ్రామ పంచాయతీ కార్మికులు కలెక్టరేట్ ముట్టడికి తరలివెళ్లారు. కార్యక్రమంలో కారోబార్ నీరటి మహేందర్, వాటర్‌మెన్ నర్సయ్య, కార్మికులు మల్లయ్య, అనసూర్య, వెంకటమ్మ, బాలమ్మ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత గుట్కాలు స్వాధీనం

స్వాధీనం చేసుకున్న పోలీసులు

వర్గల్, జూలై 8: ప్రభుత్వం నిషేధించిన వివిధ రకాల గుట్కాలను టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని గౌరారం రాజీవ్ రాహదారిపై దేశపతి మహేశ్ కిరాణా దుకాణంపై సోమవారం దాడులు నిర్వహించగా అందులో రూ.50వేల విలువైన నిషేధిత గుట్కాలు పట్టుబడ్డాయి. వాటిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యార్థులకు సన్మానం



విద్యార్థులను సన్మానిస్తున్న బీఆర్ఎస్‌వీ, బీఆర్ఎస్ నాయకులు

నారాయణరావుపేట, జూలై 8 : మండలంలోని జక్కాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించారు. సోమవారం బీఆర్ఎస్‌వీ మండల నాయకులు వారిని ఘనంగా సన్మానించారు. బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షుడు సతీశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లయ్య, మాజీ ఎంపీపీ బాలమల్లు, నాయకులు ఎల్లారెడ్డి, కమల్ యాదవ్ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

మొక్కలు నాటుతున్న మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న తదితరులు

హుస్నాబాద్‌టౌన్, జూలై 8: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాదు వాటిని పెంచడం కూడా బాధ్యతగా తీసుకోవాలని మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. వనమహోత్సవంలో భాగంగా సోమవారం 10వ వార్డులో ప్రజలతో కలిసి ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాదు రోజుకు రెండుసార్లు నీళ్లుపోసి కాపాడాలన్నారు. వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు మొక్కలు నాటి సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ఆమె చెప్పారు. భవిష్యత్ తరాలకు కాలుష్యంలేని వాతావరణం అం దించడం మన బాధ్యత అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గోవిందు రవి, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, ఆయూబ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, మన మహోత్సవ సూపర్‌వైజర్ శంకర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ రవికుమార్, వార్డు అధికారి కల్యాణి, మెప్మా ఆర్పీ సృజ న, బాల్‌రెడ్డి, సదాశివరెడ్డి పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి

కొమురవెల్లి, జూలై 8 : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని బీజేవైఎం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం బీజేవైఎం మండల ప్రధానకార్యదర్శి ఎక్కలదేవి మధుయాదవ్ ఆధ్వర్యంలో బీజేవైఎం కార్యకర్తలు కొమురవెల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని తహసీల్దార్ లక్ష్మీనారాయణకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు బ్రహ్మండ్లపల్లి బాబు, సనాది కారుణాకర్, చల్లా రమణారెడ్డి, కటకం అమరేందర్, నారెండ్ల నరేందర్‌రెడ్డి, శ్రీనివాసచారి, పుట్ట కనకయ్య, రాములు, దత్తు పాల్గొన్నారు.

చెరువుశిఖం అన్యాక్రాంతంపై వినతి

చేర్యాల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నల్లపోచమ్మ ఆలయ చైర్మన్, డైరెక్టర్

చేర్యాల, జూలై 8 : మండలంలోని నాగపురి గ్రామానికి చెందిన నల్ల పోచమ్మ ఆలయ చెరువు శిఖం అన్యాక్రాంతం అయిందని సమగ్రంగా విచారణ జరిపి భూమిని కాపాడాలని కోరుతూ నల్లపోచమ్మ ఆలయ చైర్మన్ గూడెపు మహేశ్వర్,డైరెక్టర్ అరుట్ట వినీత్ సోమవారం తహసీల్దార్ సమీర్ అహ్మద్‌ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. నాగపురి గ్రామ రెవెన్యూ శివారులోని నల్ల పోచమ్మ చెరువు శిఖం సర్వే నెంబర్ 831లో 22.02 గుంటల భూమితో పాటు ఎఫ్‌టీఎల్ 13 గుంటల భూమిని కాపాడాలని కోరారు. 2014లో అప్పటి రిజినల్ డిప్యూటీ డైరెక్టర్ పర్యవేక్షణలో ఉమ్మడి వరంగల్, మెదక్ జిల్లాల అసిస్టెంట్ డైరెక్టర్ల సమక్షంలో చేర్యాల, జగదేవ్‌పూర్ మండలాల తహసీల్దార్లు నాగపురి, తీగుల్ నర్సాపూర్ ప్రజాప్రతినిధులు కలిసి చెరువు శిఖానికి సంబంధించిన ఎఫ్‌టీఎల్ హద్దులు నిర్ణయించి పంచినామా చేసినట్లు తెలిపారు.అధికారులు నిర్ణయించిన హద్దులను కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు తొలిగించి భూమి కబ్జా చేసి భవనాలు నిర్మించినట్లు తెలిపారు.

ఒలింపియాడ్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

సిద్దిపేట అర్బన్, జూలై 8: జాతీయ స్థాయిలో నిర్వహించిన ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్ టెస్ట్‌లో సిద్దిపేట పట్టణంలోని ఆంబిటస్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. 2023-24 సంవత్సరానికి నిర్వహించిన జాతీయ స్థాయి టెస్ట్‌లో ఆంబిటస్ స్కూల్ విద్యార్థులు మూడు రాష్ట్ర స్థాయి ర్యాంక్‌లతో పాటు, ఆరు ఎక్స్‌లెన్స్ అవార్డులు, 50 మంది విద్యార్థులకు మెడల్స్, 158 మంది విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికేషన్లు లభించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఎడ్ల జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ విజయ భాస్కర్ అభినందించారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

హుస్నాబాద్, జూలై 8: వ్యవసాయ బోరు బావి వద్ద కరెంట్ స్టార్టర్ రిపేరు చేయబోయి ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై ఓ రైతు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన అక్కన్నపేట మండలం పంతుల్‌తండా గ్రామ పంచాయతీ పరిధిలోని హేమ్‌సింగ్‌తండాలో జరిగింది. ఈ ఘటనలో తండాకు చెందిన భూక్యా శివలాల్(50) అనే రైతు మృతిచెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శివలాల్ తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లి సోమవారం బోరును ఆన్ చేయగా అది పనిచేయలేదు. దీంతో స్టార్టర్ విప్పి రిపేరు చేస్తున్న క్రమంలో కరెంట్ షాక్ తగిలి కిందపడి పోయాడు. చుట్టుపక్కల రైతులు వచ్చి చూసే సరికి అప్పటికే మృతి చెందాడు. మృతుడికి భార్య దేవి, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

పాముకాటుతో గేదె మృతి

చేర్యాల, జూలై 8 : మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన రైతు పోలోజు కృష్ణమూర్తి గేదె పాముకాటుతో సోమవారం మృతిచెందింది. తన వ్యవసాయ బావి సమీపంలోని చేను వద్ద పాడిగేదె పశుగ్రాసం తింటున్న సమయంలో పాముకాటుకు గురి కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. రైతు కుటుంబానికి న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

రాంగసాగర్‌లో..

కొమురవెల్లి, జూలై 8 : విద్యుదాఘాతంతో ఆవు మృతిచెందిన ఘటన మండలంలోని రాంగసాగర్‌లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రైతు తాడూరి రాజయ్య రోజు మాదిరిగానే తన ఆవును సోమవారం వ్యవసాయ బావి వద్ద మేతకు తీసుకువెళ్లగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైరు తగలడంతో విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతిచెందింది.

కుల వివక్షతోనే ఎస్సై ఆత్మహత్య

మిరుదొడ్డి, జూలై 8 : కుల వివక్షతోనే ఎస్సై రాములు ఆత్మహత్య చేసుకున్నాడని తెలంగాణ మాల మహానాడు పొలిట్ బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు, ఇంటర్నేషనల్ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర ఇన్‌చార్జి భీమ్‌రావు, మాజీ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్ అన్నారు. దళిత ఎస్సై శ్రీరాములు హత్యకు కారకులైన పోలీసు అధికారుల పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో చట్టాన్ని రక్షించే పోలీసులకే రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మండల యాదగిరి, దళిత నాయకులు పాల్గొన్నారు.

సొంత నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం

చేర్యాల, జూలై 8 : మండలంలోని ముస్త్యాల గ్రామానికి చెందిన యేల్లు శ్రీనివాస్‌రెడ్డి అనే నాయకుడు సొంత డబ్బులు రూ.40వేలతో సీసీ రోడ్డు నిర్మించారు. గ్రామంలోని కోటిలింగాల సమీపంలోని హనుమాన్ ఆలయంలో సీసీ రోడ్డు నిర్మించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు ఎండపల్లి భాస్కర్‌రెడ్డి, చింతల బాబు, కేశిరెడ్డి ప్రణీత్‌రెడ్డి, రమణాచారి పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

చేర్యాల, జూలై 8 : పట్టణంలోని పెద్దమ్మ గడ్డ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు డి.రాకేశ్‌రెడ్డి విద్యార్థులకు నోట్ పుస్తకాలను సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు భూమిగారి రాజేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో గ్రోత్ మేళా

మద్దూరు(ధూళిమిట్ట), జూలై 8: ధూళిమిట్ట మండలంలోని బైరాన్‌పల్లి అంగన్‌వాడీ-2 కేంద్రంలో సోమవారం గ్రోత్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల బరువుతో పాటు ఎత్తును కొలిచారు. కార్యక్రమంలో ఆయా అరుణ, ఏఎన్ఎం, వీవో అధ్యక్షురాలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడికి సన్మానం

చేర్యాల, జూలై 8 : మండలంలోని పోతిరెడ్డిపల్లి, పెద్దరాజుపేట గ్రామాల ఎంపీటీసీ, మండల ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గూడూరు బాలరాజు పదవీ కాలం ఇటీవల పూర్తయ్యింది. సోమవారం ఆయన స్వగ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సన్మానించారు.అనంతరం గ్రామ పంచాయతీ ఎదుట మొక్కులు నాటారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రజిత, బట్టు మోహన్‌రెడ్డి, కత్తుల భాస్కర్‌రెడ్డి, సీఏలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

దుర్గమ్మ ఆలయంలో చోరీ

మద్దూరు(ధూళిమిట్ట), జూలై 8 : ధూళిమిట్ట మండలం బైరాన్‌పల్లి దుర్గమ్మ ఆలయంలో సోమవారం పట్టపగలే దొంగలు చోరీకి పాల్పడ్డారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఆలయ పూజారి నందనబోయిన యాదగిరి ఉదయం 10గంటల వరకు పూజలు చేసి తన ఇంటికి వెళ్లాడు. మధ్యాహ్నం ఆలయం ఎదుట నుంచి రోడ్డుపై అటుగా వెళ్తున్న రైతు కొత్తపల్లి బాపురాజు ఆలయం గేటు తెరిచి ఉండడంతో అనుమానంతో దగ్గరికి వెళ్లి చూడగా చోరీ జరిగినట్లు గుర్తించి పూజారితో పాటు పలువురికి సమాచారం అందించాడు. గ్రామస్తులు ఆలయం వద్దకు వచ్చి చూడగా ఆలయంలోని దుర్గమ్మ విగ్రహానికి ఉన్న బంగారు ముక్కు పుడుక, పుస్తెమట్టెలు చోరీ చేసినట్లు గుర్తించారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయగా ఏఎస్సై జగదీశ్వర్ గ్రామాన్ని సందర్శించి విచారణ చేపట్టారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

జగదేవ్‌పూర్. జూలై 8: చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. సోమవారం మండలంలోని తిమ్మాపూర్ ప్రభుత్వ పాఠశాలలో మహిళల రక్షణ, ఈవ్‌టీజింగ్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్థానిక ఎస్సై చంద్రమోహన్ పోలీసు సిబ్బందితో కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం శ్రీనివాస్, ఏఎస్సైలు వెంకట్రామిరెడ్డి, రాకేశ్‌బాబు, గజ్వేల్ షీటీఎం ఏఎస్సై శ్రీరాములు, కానిస్టేబుల్ వ్యామల, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

సవరణ

26-07-2024న నిర్వహించబడు ఇ-వేలం కొరకు **25-06-2024**న **నమస్తే తెలంగాణ మరియు ది సౌత్ ఇండియా టైమ్స్** దినపత్రికలలో ప్రచురించబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటనను చూడండి. సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా **1) శ్రీ బియ్య కనకయ్య, తండ్రి: ఐలయ్య, (చేర్యాల బ్రాంచి), 2) శ్రీ దొమ్మట అంజయ్య, త